క్లుప్తంగా

కలిగిరమ్మ సేవలో మేకపాటి


కలిగిరమ్మతల్లిని దర్శించుకున్న మేకపాటి

కలిగిరి: కలిగిరి గ్రామదేవత శ్రీకలిగిరమ్మ తల్లిని ఉదయగిరి నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి గురువారం దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. కలిగిరమ్మతల్లి తిరునాళ్లు జరుగుతున్న నేపథ్యంలో అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు ఆలయ మర్యాదలతో సత్కరించారు. జెడ్పీటీసీ సభ్యుడు పాలూరు మాల్యాద్రిరెడ్డి, మండల కన్వీనర్ కాటం రవీంద్రారెడ్డి, జిల్లా ప్రచార కార్యదర్శి బొల్లినేని వెంకట సత్యనారాయణ, స్థానిక నాయకులు మూలి రాఘవరెడ్డి, శ్రీనివాసులురెడ్డి, హజరత్‌రెడ్డి, వెంకటసుబ్బయ్య, జనార్దన్‌రెడ్డి పాల్గొన్నారు.

చేజర్ల ఎంపీపీగా తూమాటి


తూమాటి విజయభాస్కర్‌రెడ్డిని అభినందిస్తున్న నాయకులు

చేజర్ల: చేజర్ల మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడిగా తూమాటి విజయభాస్కర్‌రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం మండల పరిషత్ సమావేశ మందిరంలో ఎన్నికల ప్రత్యేకాధికారి, డీఆర్‌డీఏ పీడీ సాంబశివారెడ్డి మండల అధ్యక్ష ఎన్నిక ప్రక్రియను చేపట్టారు. గతంలో జరిగిన ఎన్నికల్లో చేజర్ల ఎంపీటీసీ సభ్యుడిగా వైఎస్సార్ సీపీ తరఫున తూమాటి విజయ భాస్కర్‌రెడ్డిని ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన ఎంపీపీ విజయభాస్కర్‌రెడ్డితో ఎన్నికల ప్రత్యేకాధికారి సాంబశివారెడ్డి ప్రమాణస్వీకారం చేయించారు. ఎంపీడీఓ ఎస్‌కే కరిముల్లాతో కలిసి మండల నాయకులు, ఆయన అభిమానులు తుమాటిని అభినందించారు. జెడ్పీటీసీ పీర్ల పార్థసారథి, మాజీ ఎంపీపీ బాలిరెడ్డి రమాదేవి, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బాలిరెడ్డి సుధాకర్ రెడ్డి, వైస్ ఎంపీపీ వేలూరు తిరుపతినాయుడు, మాజీ ఎంపీపీ అన్నలూరు శ్రీనివాసులు నాయుడు, వైఎస్సార్‌సీపీ అధికార ప్రతినిధి రామమనోహర్‌రెడ్డి, జేసీఎస్ కో–ఆర్డినేటర్ పూనూరు బాలగంగాధర్ రెడ్డి, మండల కోఆప్షన్ సభ్యుడు షేక్ బషీర్, మాలకొండారెడ్డి, రామచంద్రయ్య, ఆనంద్‌రెడ్డి, రఫీ, రవీంద్రనాయుడు తదితరులు పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం



కావలి: పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదురుగా ఉన్న దివంగత వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహం వద్ద సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి చిత్రపటానికి వైఎస్సార్‌సీపీ నాయకులు గురువారం పాలాభిషేకం నిర్వహించారు. రాష్ట్రంలోని సుమారు 46,935 మంది రైతులకు 54,129 ఎకరాలపై యాజమాన్య హక్కులు కల్పించడంతో పాటు అమ్ముకునే హక్కును కూడా కల్పిస్తూ కేబినెట్‌లో నిర్ణయం తీసుకోవడాన్ని హర్షిస్తూ సీఎం చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు.

నేటి నుంచి సబ్సిడీపై టమాటాల పంపిణీ

ఆత్మకూరురూరల్: ఆత్మకూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయ ప్రాంగణంలో శుక్రవారం నుంచి ప్రభుత్వం తరఫున సబ్సిడీ ధరపై టమాటాల పంపిణీ ప్రారంభిస్తామని వ్యవసాయ మార్కెటింగ్ శాఖ ఏడీఏ అనితాకుమారి కార్యదర్శి కృష్ణప్రసాద్ గురువారం తెలిపారు. ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి చొరవతో ఉదయం 9 గంటల నుంచి టమాటాలు కావాల్సిన వారు తమ ఆధార్‌కార్డును వెంట తెచ్చుకుని మనిషికి ఒక్క కిలో రూ.50 చొప్పున పొందవచ్చన్నారు.

సచివాలయంలో పీడీ ఆకస్మిక తనిఖీ

• సిబ్బంది గైర్హాజర్‌పై ఆగ్రహం

చేజర్ల: చేజర్ల సచివాలయాన్ని గురువారం డీఆర్‌డీఏ పీడీ సాంబశివారెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆ సమయంలో సిబ్బంది హాజరు కాకపోవడంపై అసహనం వ్యక్తం చేశారు. ప్రభుత్వ పథకాలు వలంటీర్ల పనితీరుపై సచివాలయ సిబ్బంది ద్వారా ఆరా తీశారు. పలు పథకాల వివరాలపై సమాచారం కోరిన పీడీకి సరైన సమాధానం చెప్పకపోవడంతో అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆయన వెంట ఈఓపీఆర్డీ బి.రామయ్య, వెల్ఫేర్ అసిస్టెంట్ బాబు ఉన్నారు.

ఐటీఐలో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

అనుమసముద్రంపేట: ఏఎస్‌పేటలోని ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థలో 2023–24 విద్యాసంవత్సరానికి ఎలక్ట్రీషియన్, ఫిట్టర్ ట్రేడ్‌ల్లో రెండో విడత ఖాళీల భర్తీకి అర్హుల వద్ద నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ గౌస్‌బాషా గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు ఈ నెల 31వ తేదీలోపు దరఖాస్తులు చేసుకోవాలని, ఆగస్టు 1వ తేదీ ఒరిజినల్ సర్టిఫికెట్లతో వెరిఫికేషన్ చేసుకోవాలని, 3వ తేదీ ఉదయం 10 గంటలకు హసనాపురంలోని ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో కౌన్సెలింగ్‌కు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరుకావాలని కోరారు.

గడపగడపలో జననీరాజనాలు

• ఎంపీ బీద మస్తాన్‌రావు, ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి


లేవలేని వృద్ధురాలికి కింద కూర్చొని సంక్షేమ బుక్‌లెట్‌ను అందిస్తున్న ఎంపీ బీఎంఆర్, ఎమ్మెల్యే రామిరెడ్డి

అల్లూరు: రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా జగనన్న పాలన సాగుతోందని. అందుకే ప్రజలు గడపగడపలో నీరాజనాలు పలుకుతున్నారని రాజ్యసభ సభ్యుడు బీద మస్తాన్‌రావు, ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని ఇస్కపల్లిలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ ఎత్తున బాణాసంచా పేల్చి, మంగళవాయిద్యాలు, తీన్‌మార్ బ్యాండ్‌తో గ్రామ ప్రజలు హారతులు పట్టి ఎంపీ, ఎమ్మెల్యేను ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి మేలు చేయడమే లక్ష్యంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పనిచేస్తున్నారని, అందులో భాగంగానే అన్నీ పథకాలను ప్రతి పేద కుటుంబానికి అందిస్తున్నారన్నారు. ప్రతి గడపలో తిరుగుతున్నప్పుడు ప్రజలు చూపించే ఆదరాభిమానాలే మాకు వచ్చే ఎన్నికలకు ఆశీర్వాదాలుగా మారనున్నాయన్నారు. రాష్ట్రంలో పేదల కష్టాలు తొలగేలా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదర్శ పాలన కొనసాగిస్తున్నారన్నారు. పార్టీ, కులం, మతం, ప్రాంతం వంటి వివక్ష లేకుండా సుపరి పాలన అందిస్తున్నారన్నారు. టీడీపీ అధికారంలో ఉన్న సమయంలో వైఎస్సార్‌సీపీతో పాటు ఇరత పార్టీల వారికి ఎలాంటి సంక్షేమ పథకాలు అందకుండా చేశారన్నారు. కానీ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అర్హత ఉంటే చాలు ఎలాంటి సంక్షేమ పథకమైనా అందరికీ అందాల్సిందే అనే నినాదంతో తమ ప్రభుత్వం వ్యవహరిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ వేణమ్మ, ఎంపీపీ శశిరేఖ, వైస్ ఎంపీపీ కొండూరు వాసు, సర్పంచ్ రంజిత్, నాయకులు దండా కృష్ణారెడ్డి, నీలం సాయికుమార్, బీద రమేష్ పాల్గొన్నారు.

సీఎం జగన్ పాలనలో అన్ని వర్గాలకు మేలు

• ఉదయగిరి సమన్వయకర్త రాజారెడ్డి


బ్రోచర్లు అందిస్తున్న మేకపాటి రాజారెడ్డి

ఉదయగిరి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందని ఉదయగిరి నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త మేకపాటి రాజారెడ్డి అన్నారు. ఆయన గురువారం మండలంలోని గన్నేపల్లి పంచాయతీలోని గన్నేపల్లి, గడ్డంవారిపల్లి, మిట్టపల్లి, కొట్టాలపల్లి, జెట్టివారిపల్లి, కొట్టాలపల్లి బీసీ కాలనీల్లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వ పాలనపై ప్రజాస్పందన తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల ద్వారా లబ్ధిపొందిన మహిళలు ప్రతి ఇంట్లో చిరునవ్వుతో ఆహ్వానం పలుకుతున్నారన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజాసంక్షేమ పథకాలు అర్హతే ప్రామాణికంగా లబ్ధిచేకూరేలా వలంటీర్ వ్యవస్థ ద్వారా ప్రజలకు అందిస్తున్నారన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా అక్క చెల్లెమ్మలకు పలు పథకాల ద్వారా చేయూతనందిస్తూ సాధికారత దిశగా ముందుకెళుతున్నామన్నారు. అవినీతికి తావు లేకుండా కుల, మత, పార్టీలకతీతంగా పారదర్శకంగా అర్హులైన అందరికీ సీఎం జగన్ సంక్షేమ పాలన అందిస్తున్నారని తెలిపారు ఇలాంటి ముఖ్యమంత్రిని తాను ఎన్నడూ చూడలేదన్నారు. రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలన్నా, మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు అమలు కావాలన్నా 2024 ఎన్నికల్లో సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని తిరిగి ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన అవసరముందన్నారు. అంతకు ముందు ఆయనకు గ్రామస్తులు పూలవర్షం కురిపిస్తూ హారతులిచ్చి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు గాజుల తాజుద్దీన్, ఎంపీడీఓ మల్లికార్జునరావు, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనరు అక్కి భాస్కర్‌రెడ్డి, నాయకులు కల్లూరి కృష్ణారెడ్డి, దారపనేని చెన్నయ్య, దారపనేని పెద్దకేశవులు, చెన్నారాయుడు, గానుగపెంట ఓబుల్‌రెడ్డి, శ్రీనివాసులురెడ్డి, గోగుల వెంగళరెడ్డి, మట్ల రామయ్య, గౌస్‌మొహిద్దీన్, సంది రెడ్డి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

నాణ్యత పాటించకుంటే కఠిన చర్యలు

• ఏపీ ఫుడ్ కమిషన్ చైర్మన్ విజయప్రతాప్‌కుమార్‌రెడ్డి


సీతారామపురం జెడ్పీ హైస్కూల్‌లో విద్యార్థులతో మాట్లాడుతున్న విజయప్రతాప్‌కుమార్‌రెడ్డి

సీతారామపురం: క్షేత్రస్థాయిలో ఎలాంటి అవినీతి, లోపాలు జరిగినా ఉపేక్షించేది లేదని, అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఏపీ ఫుడ్ కమిషన్ చైర్మన్ చిత్తా విజయప్రతాప్‌కుమార్‌రెడ్డి హెచ్చరించారు. గురువారం జెడ్పీ ఉన్నత పాఠశాల, కస్తూర్బా గాంధీ విద్యాలయం, స్పెషల్ పాఠశాల, బెస్తకాలనీ, కోటవీటి, తురకపాళెం, గుండుపల్లి, మారంరెడ్డిపల్లి అంగన్‌వాడీ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు అందించే ఆహారం విషయంలో మంచి పోషక విలువలుండే ఆహారం అందించాలన్నారు. ఆహారం విషయంలో నాణ్యత లోపిస్తే తక్షణమే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. విద్యార్థుల ఆరోగ్యం విషయంలో రాజీపడే ప్రసక్తే లేదన్నారు. పేదలకు కడుపు నిండే కార్యక్రమంలో తప్పులు చేయవద్దని అంగన్‌వాడీ సిబ్బంది, మధ్యాహ్న బోజన నిర్వాహకులకు సూచించారు. ఎంఈఓ మస్తాన్‌వలి, తహసీల్దార్ షాజియా, ఆయా పాఠశాలల సిబ్బంది, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

జగనన్న సురక్షతో ఇంటి వద్దకే ప్రభుత్వ సేవలు

• మేకపాటి రాజారెడ్డి


ధ్రువీకరణ పత్రాలు అందజేస్తున్న రాజారెడ్డి

ఉదయగిరి: జగనన్న సురక్ష ద్వారా 11 రకాల ప్రభుత్వ సేవలు ఉచితంగా ప్రజలకు ఇంటివద్దనే అందించడం ఎంతో గొప్ప కార్యక్రమమని ఉదయగిరి వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త మేకపాటి రాజారెడ్డి అన్నారు. మండలంలోని బండగానిపల్లిలో గురువారం సర్పంచ్ లక్కు రమణమ్మ అధ్యక్షతన జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం పలు సేవలను ప్రజలకు ఇంటివద్ద అందించేందుకు నిరంతరం కొత్తకొత్త ప్రయోగాలు చేస్తూ ప్రజలకు పౌర సేవలు అందుబాటులోకి తెస్తోందన్నారు. జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు గాజుల తాజుద్దీన్, సొసైటీ అధ్యక్షుడు కె.రమణారెడ్డి, తహసీల్దార్ జగదీష్‌బాబు, ఎంపీడీఓ మల్లికార్జునరావు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

• వింజమూరు మండలం శంఖవరంలో గురువారం సర్పంచ్ పి.మల్లేశ్వరి అధ్యక్షతన జగనన్న సురక్ష కార్యక్రమం జరిగింది. జెడ్పీటీసీ గణపం బాలకృష్ణారెడ్డి దరఖాస్తుదారులకు ధ్రువీకరణ పత్రాలు లబ్ధిదారులకు అందజేశారు. తహసీల్దార్ సీహెచ్ రవీంద్రబాబు, ఎంపీడీఓ రాజేష్‌బాబు, నాయకులు లెక్కల సుధాకర్‌రెడ్డి, లింగారెడ్డి శేఖరరెడ్డి, ఉపసర్పంచ్ మాల్యాద్రి, బోగిరెడ్డి ఓబుల్‌రెడ్డి, బసిరెడ్డి జయంత్‌రెడ్డి, ఎస్.గంగిరెడ్డి, ఆకుల శ్రీనివాసులురెడ్డి పాల్గొన్నారు.

జగనన్న సురక్ష పేదలకు వరం: డ్వామా పీడీ

దుత్తలూరు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన జగనన్న సురక్ష కార్యక్రమం పేదలకు వరమని డ్వామా పీడీ వెంకట్రావు అన్నారు. ఆయన గురువారం దుత్తలూరు బిట్–2 సచివాలయంలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొని దరఖాస్తుదారులకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ లెక్కల లక్ష్మీకాంతమ్మ, వైస్ ఎంపీపీ మీసాల రమాదేవి, సర్పంచ్ యనమల సుబ్బమ్మ, మండల నాయకులు దొంతిరెడ్డి వాసుదేవరెడ్డి, ఎల్‌పీ కొండారెడ్డి, జేసీఎస్ మండల కన్వీనరు శ్రీహరినాయుడు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

ఆత్మకూరు: పట్టణంలోని 6, 10, 11 వార్డుల సచివాలయంలో గురువారం జగనన్న సురక్ష నిర్వహించారు. కమిషనర్ బి నాగేశ్వరరావు, వైస్ చైర్మన్లు డాక్టర్ కేవీ శ్రావణ్‌కుమార్, షేక్ సర్దార్, కౌన్సిలర్లు నోటి విజయ జ్యోతి, తుమ్మల త్రివేణి, గుడి సంధ్య, పట్టణ పార్టీ అధ్యక్షుడు అల్లారెడ్డి ఆనంద్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ డాక్టర్ సీహెచ్ ఆదిశేషయ్య, సొసైటీ చైర్మన్ ఎస్ ప్రతాప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరురూరల్: మండలంలోని బట్టేపాడులో గురువారం జగనన్న సురక్ష కార్యక్రమం జరిగింది. ఎంపీపీ కేతా వేణుగోపాల్‌రెడ్డి దరఖాస్తుదారులకు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ చెరుకూరు చినచెంచయ్య, ఎంపీడీఓ ఐజాక్ ప్రవీణ్, తహసీల్దారు లక్ష్మీనరసింహం, సొసైటీ అధ్యక్షుడు వాసిపల్లి లక్ష్మీరెడ్డి, రేవూరు శ్రీనివాసులు, వైఎస్సార్‌సీపీ నాయకులు బొమ్మిరెడ్డి రవి కుమార్ రెడ్డి, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, పొదుపు సంఘాల మహిళలు పాల్గొన్నారు.

• మర్రిపాడు మండలంలోని రామానాయుడుపల్లిలో గురువారం జగనన్న సురక్ష కార్యక్రమం జరిగింది. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బొర్రా సుబ్బిరెడ్డి, మాజీ కన్వీనర్ గంగవరపు శ్రీనివాసులు నాయుడు, తదితరులు దరఖాస్తుదారులకు ధ్రువీకరణ పత్రా లు పంపిణీ చేశారు. ఇన్‌చార్జి ఎంపీడీఓ మస్తాన్‌ఖాన్, ఎంపీటీసీ సభ్యులు నాయు డు హజరత్‌రెడ్డి, స్థానిక సర్పంచ్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

చేజర్ల: మండలంలోని తూర్పుపల్లి సచివాలయంలో గురువారం జగనన్న సురక్ష కార్యక్రమం జరిగింది. తహసీల్దార్ ఏ రామ్మోహన్, ఎంపీటీసీ గంగవరపు కృష్ణారెడ్డి వైఎస్సార్‌సీపీ నాయకులు కొమ్మి సిద్ధుల నాయుడు, కార్యదర్శి శీనయ్య పాల్గొన్నారు.

• అనంతసాగరం మండలంలోని ఆమని చిరువెళ్ల, కొత్తపల్లి సచివాలయాల్లో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపీడీఓ మధుసూదన్ రావు, మండల జేసీఎస్ కో–ఆర్డినేటర్ అక్కలరెడ్డి అంకిరెడ్డి, సర్పంచ్ లక్ష్మమ్మ, నాయకులు చిలకా కృష్ణారెడ్డి, నర్సింహులు, నరసింహారెడ్డి, రామకృష్ణారెడ్డి సుబ్బారావు, శ్రీరాములు పాల్గొన్నారు.

కొండాపురం: మండలంలోని నేకునాంపేట సచివాలయ పరిధిలో గురువారం తహసీల్దార్ హుస్సేన్ ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బొడ్డు అనూరాధ, ఎంపీడీఓ బ్రహ్మయ్య, నేకునాంపేట సర్పంచ్ బాసం జయమ్మ, పీఆర్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈలు శ్రీనివాసులు, జిలానీ, ఎంఈఓ ఆనందరావు, పంచాయితీ కార్యదర్శి పృధ్వీ తదితరులు పాల్గొన్నారు.

వరికుంటపాడు: మండలంలోని తూర్పుబోయమడుగుల సచివాలయంలో గురువారం జగనన్న సురక్ష కార్యక్రమం జరిగింది. ఎంపీపీ గవదగట్ల వెంకటలక్ష్మమ్మ, సొసైటీ అధ్యక్షుడు కామేపల్లి వెంకటరత్నం, సర్పంచ్‌లు చల్లకొల్సు నాగరాజు, యనమల ప్రభాకర్ రెడ్డి దరఖాస్తుదారులకు సర్టిఫికెట్లు అందజేశారు. తహసీల్దార్ సయ్యద్ ఇక్బాల్, ఎంపీడీఓ విజయభాస్కర్‌రావు, ఏపీఓ హజరత్, మాజీ ఏఎంసీ చైర్మన్ షేక్ అలీ అహ్మద్, ఎంపీటీసీ కుందూరు రమణమ్మ, మాజీ వైఎస్సార్‌సీపీ కన్వీనరు తిరుపతినాయుడు పాల్గొన్నారు.

జలదంకి: మండలంలోని కమ్మవారిపాళెం సచివాలయంలో గురువారం జగనన్న సురక్ష క్యాంపు నిర్వహించారు. శ్రీధర్‌బాబు, సర్పంచ్ తమ్మినేని సతీష్‌నాయుడు, పీఆర్‌ఏఈ వాణి, సచివాలయ కన్వీనర్లు కొంజేటి తిరుపతయ్య, సూరపనేని వెంకటేశ్వర్లు, నాయకులు మక్కిన హరీష్, సిబ్బంది పాల్గొన్నారు.

బొల్లినేని.. బహిరంగ చర్చకు సిద్ధమా?

• వైఎస్సార్‌సీపీ నేతల సవాల్


మాట్లాడుతున్న జలదంకి, కలిగిరి, కొండాపురం వైఎస్సార్‌సీపీ నాయకులు

కలిగిరి: ఉత్తర కాలువ తన హయాంలోనే చేపట్టడం జరిగిందని అసత్య ప్రచారాలు చేస్తున్న ఉదయగిరి మాజీ ఎమ్మెల్యే బొల్లినేని వెంకటరామారావు బహిరంగ చర్చకు రావాలని కలిగిరి జెడ్పీటీసీ సభ్యుడు పాలూరి మాల్యాద్రిరెడ్డి సవాల్ విసిరారు. కలిగిరిలో గురువారం విలేకరులతో మాట్లాడుతూ కొండాపురంలో బుధవారం నిర్వహించిన లోకేశ్ బహిరంగ సభలో ప్రజలకు మేలు చేకూర్చుతున్న ప్రభుత్వంపై పసలేని విమ్మలు చేయడాన్ని ప్రజలే నవ్వుకుంటున్నారన్నారు. 2004లో అప్పటి కావలి మాజీ ఎమ్మెల్యే మాగుంట పార్వతమ్మ సహకారంతో మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి సోమశిల ఉత్తర కాలువను మంజూరు చేశారన్నారు. 2005లో కలిగిరి జెడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన బహిరంగ సభలో ఉత్తరకాలువ నిర్మాణ పనులకు సంబంధించి ఇప్పటికీ శిలాఫలకాలు అక్కడే ఉన్నాయన్నారు. ఆ సమయంలో మాజీ ఎమ్మెల్యే బొల్లినేని అసలు రాజకీయాల్లోనే లేడన్నారు. దుత్తలూరు–కావలి నేషనల్ హైవే నిర్మాణ పనులు గ్రామీణ ప్రాంతాల్లో లింకురోడ్లు, అంతర్గత రోడ్లు వేయించిన ఘనత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనరు కాటం రవీంద్రారెడ్డి మాట్లాడుతూ టీడీపీ, మాజీ ఎమ్మెల్యే బొల్లినేని రామారావు హయాంలో నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధికంటే అవినీతే ఎక్కువ అన్నారు. మాజీ ఎంపీ మేకపాటి రాజమోహన్‌రెడ్డి నవోదయ పాఠశాల, ఉదయగిరిలో ఇంజినీరింగ్ కళాశాల, డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయించారన్నారు. వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రచార విభాగం అధ్యక్షుడు పాలవెల్లి మాలకొండారెడ్డి మాట్లాడుతూ లోకేశ్ నిర్వహించిన యువగళం బహిరంగ సభకు మూడు వేల మంది రావడాన్ని గొప్పగా చెప్పుకోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కొండాపురం ఎంపీపీ బొడ్డు అనూరాధ, జేసీఎస్ చైర్మన్లు ములకా శ్రీనివాసులురెడ్డి, కేతిరెడ్డి రవీంద్రారెడ్డి, స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు బొడ్డు మాధవరెడ్డి, మూలె రాధాకృష్ణారెడ్డి, పాలూరు కొండారెడ్డి, కోడూరు కృష్ణారెడ్డి, సుగ్గల మోహన్ పాల్గొన్నారు.

రీసర్వే తీరుపై ఆర్డీఓ అసంతృప్తి

• వీఆర్వోలు, సిబ్బందిపై ఆగ్రహం


విజయకుమార్‌ను విచారిస్తున్న ఆర్డీఓ

ఉదయగిరి: మండలంలో రీసర్వే పనుల తీరుపై ఆత్మకూరు ఆర్డీఓ కరణకుమారి వీర్వోలు, సిబ్బందిపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. మండలంలో పుల్లాయపల్లి, కృష్ణంపల్లి, అర్లపడియ, పప్పులవారిపల్లి, జెట్టివారిపల్లి, జి చెరువుపల్లిలో మొదటి ఫేజ్‌లో రీసర్వే నిర్వహిస్తున్నారు. ఈ గ్రామాల్లో సర్వే పనులను పూర్తి చేయాల్సి ఉండగా, జాప్యం చేస్తుండడంతో ఆర్డీఓ ఆగ్రహం వ్యక్తం చేశారు. మొదటి ఫేజ్‌లో ఉన్న గ్రామాల్లో పూర్తి కాకపోవడంతో సిబ్బందిని మందలించారు. పనితీరు మార్చుకుని త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం రికార్డులు పరిశీలించారు. సంజీవరాజుపల్లికి చెందిన విజయకుమార్ భూమి విషయంపై స్పందనలో కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడంతో ఆయన్ను విచారించారు. క్షేత్ర స్థాయి పరిశీలన చేసి నివేదిక ఇవాల్సిందిగా తహసీల్దార్ సరేష్‌బాబును ఆర్డీఓ ఆదేశించారు. ఈ క్రమంలో ఆ గ్రామ వీఆర్వో శ్రీనివాసుల పని తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పనితీరు మార్చుకోకపోతే మెమో ఇస్తామని హెచ్చరించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ సమస్యలు ఉండే అధికారులు దృష్టికి తెచ్చి పరిష్కారించుకోవాలని సూచించారు. ఆమెతో పాటు ఆత్మకూరు డివిజన్ సర్వేయర్ నరసింహమూర్తి ఉన్నారు.

నేడు గడపగడపకు మన ప్రభుత్వం

కలిగిరి: మండలంలోని కుమ్మరకొండూరులో శుక్రవారం ఉదయగిరి సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి గడపగడపకు మనప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహిస్తారని జెడ్పీటీసీ సభ్యుడు పాలూరు మాల్యాద్రిరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కాటం రవీంద్రారెడ్డి గురువారం తెలిపారు. ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యే కార్యక్రమానికి అన్ని శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హాజరు కావాలని వారు కోరారు.

కుటుంబ సభ్యురాలిగా సేవలు


వైద్య సిబ్బందితో కలిసి గోపాల్ రెడ్డి ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీస్తున్న వాలంటీర్ ప్రత్యూష

చేజర్ల: చేజర్ల మండలం మడపల్లిలో వలంటీర్‌గా పనిచేస్తోన్న ఎస్.ప్రత్యూష కరోనా సమయంలో తన పరిధిలో కుటుంబాలకు ఒక కుటుంబ సభ్యురాలిగా సేవలు అందించారు. లబ్ధిదారుల ఇంటి వద్దకు వెళ్లి పింఛన్ పంపిణీ చేశారు. మడపల్లికి చెందిన పూనూరు గోపాల్ రెడ్డి కొన్నేళ్లుగా పక్షవాతంతో మంచానికి పరిమితమయ్యాడు. కరోనా సమయంలో ఎవరు బయటకు రాని పరిస్థితుల్లో ఏఎన్‌ఎం మస్తానమ్మతో కలిసి ఆయనకు షుగర్ పరీక్షలు నిర్వహించి, పక్షవాతానికి సంబంధించిన మందులు అందించి ధైర్యం చెప్పి భరోసాగా నిలిచింది. ఆయనకు అవసరమైన వైద్య పరీక్షలు చేయిస్తూ ఆప్యాయంగా పలకరిస్తూ ఏది కావాలన్నా ఆ సమయంలో సమకూర్చేది. పింఛన్ సమయంలో కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పేది. అప్పుడప్పుడూ ఇంటికి వెళ్లి పలకరించేది.

ప్రత్యూష మా ఇంటి బిడ్డగా సేవలు చేసింది



కరోనా సమయంలో మా వలంటీర్ ప్రత్యూష అందించిన సేవలు ఇప్పటి వరకు మర్చిపోలేక పోతున్నాను. పింఛన్ ఇచ్చినప్పుడల్లా ఇంటి వద్దకు వచ్చి రోజూ తాత మాత్రలు వేసుకో అని చెప్పి పింఛన్ డబ్బులు ఇచ్చి జాగ్రత్తలు చెబుతూ మా బిడ్డగా సేవలు అందించింది. కరోనా ఇంటి వాళ్లను నమ్మకుండా ఉన్న రోజుల్లో మా వలంటీర్ ఇంటి వద్దకు వచ్చి మందులు, కూరగాయలు అందించింది.

– పి గోపాల్‌రెడ్డి, మడపల్లి, చేజర్ల మండలం

ప్రాణాలకు తెగించి సేవకుల్లా..


కరోనా సమయంలో గస్తీ నిర్వహిస్తున్న వలంటీర్లు

సంగం: మండలంలోని సిద్ధీపురానికి చెందిన వలంటీర్ రమేష్ కరోనా సమయంలో ప్రాణాలకు తెగించి పనిచేశాడు. 2020–21లో కరోనా సమయంలో మాస్కులు ధరించి మరీ ప్రజలకు సేవ చేశారు. సిద్ధీపురానికి చెందిన చౌటూరు కామేశ్వరమ్మ కరోనా బారిన పడితే ఆమె కుటుంబ సభ్యులే దగ్గరకు రాలేకపోయారు. రమేష్ తన ప్రాణాలను లెక్కచేయకుండా ఆమెను ఆస్పత్రికి తరలించి వైద్య సేవలు అందించాడు. అయితే దురదృష్టవశాత్తు ఆమె మృతి చెందితే దహన సంస్కారాలు చేయడానికి కూడా కుటుంబ సభ్యులు ముందుకు రాలేదు. తానే కార్యక్రమాన్ని కూడా నిర్వర్తించాడు. కరోనా సమయంలో హైదరాబాద్‌లో ఉన్న పరుచూరు కృష్ణవేణమ్మ అనే వృద్ధురాలు సైతం మూడు నెలలు పింఛను తీసుకునేందుకు అనారోగ్యంతో రాలేకపోవడంతో స్వయంగా వెళ్లి అందజేశాడు. వలంటీర్ అందరి కుటుంబాల్లో ఒక సభ్యుడిగా వేనోళ్ల పొగుడుతుంటే తన పడిన కష్టం మరిచి పోయాడు.

నా భార్యకు దహన సంస్కారాలు చేశాడు



మేము నిరుపేద గిరిజనులం. కరోనా వచ్చిందంటే మా కుటుంబాల్లోని వారు కూడా మా ఇంటికి రాలేదు. ఆ సమయంలో కరోనా బారిన పడిన నా భార్య కామేశ్వరమ్మను మా వలంటీర్ రమేష్ తన ప్రాణాలను లెక్కచేయక ఆస్పత్రికి తీసుకెళ్లాడు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందితే మా వాళ్లు ఎవరూ రాకపోవడంతో వలంటీర్ రమేష్ నా భార్య మృతదేహాన్ని తీసుకెళ్లి దహన సంస్కారాలు నిర్వహించారు. వలంటీర్‌కు నేను జీవితాంతం రుణపడి ఉంటాం.

– చౌటూరు శీనయ్య, సిద్ధీపురం

ట్రిపుల్ ఐటీకి సర్కార్ విద్యార్థులు


విద్యార్థులను అభినందిస్తున్న హెచ్‌ఎం ఉపాధ్యాయులు

ఉదయగిరి: ఉదయగిరి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు కీర్తన, అర్షియ, రిజ్వానా, ఖాజాఅవేజ్, ఖాదర్ తస్వీనర్, విద్య, మనస్వి, గడ్డంవారిపల్లి ఉన్నత పాఠశాలకు చెందిన గడ్డం నలంద ఇడుపులపాయలో సీట్లు పొందారని హెచ్‌ఎం బాలకేశవులు గురువారం తెలిపారు.


జాహ్నవి

అనుమసముద్రంపేట: మండలంలోని అనుమసముద్రం గ్రామానికి చెందిన రావుల జాహ్నవి ఇడుపులపాయ ఆర్ వ్యాలీలో ట్రిపుల్ ఐటీకి ఎంపికైంది. స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యాభ్యాసం చేసిన జాహ్నవి 10వ తరగతిలో 553 మార్కులు సాధించింది. జాహ్నవి ట్రిపుల్ ఐటీకి ఎంపిక కావడంపై ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు.

చేజర్ల: ప్రభుత్వ పాఠశాలల్లో చదివి 10వ తరగతిలో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు ట్రిపుల్ ఐటీలో సీట్లు లభించాయి. మండలంలోని మాముడూరు ఉన్నత పాఠశాలకు చెందిన ఓ శివకు నూజివీడు, టి.యశ్వంత్, ఎం సౌమ్యకు ఇడుపులపాయ, నాగులవెలటూరు ఉన్నత పాఠశాల విద్యార్థిని మహిమ చౌదరికి నూజివీడులో సీట్లు లభించాయి. హెచ్‌ఎంలు శ్రీనివాసులు, శైజల, యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి ఎం రవిబాబు హర్షం వ్యక్తం చేశారు.

ఆత్మకూరురూరల్ (మర్రిపాడు): మండలంలోని నందవరం మోడల్ స్కూల్‌కు చెందిన ముగ్గురు విద్యార్థినులు ట్రిపుల్ ఐటీలో సీటు సాధించారని ప్రిన్సిపల్ పేట శ్రీనివాసులు రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మనస్విని నూజివీడు, బోడే లహరి ఆర్‌కే వ్యాలీ, కె లహరి శ్రీకాకుళం ట్రిపుల్ ఐటీల్లో సీట్లు సాధించారన్నారు. విద్యార్థులను ఉపాధ్యాయులు, పేరెంట్స్ కమిటీ చైర్మన్, బోధనేతర సిబ్బంది తదితరులు అభినందించారు.


శివ


యశ్వంత్


సౌమ్య

ఆత్మకూరురూరల్: మండలంలోని చెర్లోయడవల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు గురువారం ప్రకటించిన ఫలితాల్లో ట్రిపుల్ ఐటీలో సీటు సాధించారు. ఆత్మకూరు ఎంపీపీ కేతా వేణుగోపాల్ రెడ్డి కుమారుడు వివేకానందరెడ్డి, మరో విద్యార్థి అల్లంపాటి కార్తికేయ రెడ్డి ఉన్నారు. వీరిని పాఠశాల ఉపాధ్యాయులు, సహచర విద్యార్థులు అభినందించారు.

ఆత్మకూరు: పట్టణంలోని జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినులు నలుగురు ట్రిపుల్ ఐటీలో సీట్లు సాధించారు. ఇటీవల పదో తరగతి ఉత్తీర్ణులైన ఆకుల రేణుక, షేక్ షాహీదా, అమితాబా, నవ్య నలుగురు విద్యార్థినులు వైఎస్సార్ జిల్లా ఆర్‌కే వ్యాలీ ఇడుపులపాయలో ట్రిపుల్ ఐటీ కళాశాలలో సీట్లు సాధించినట్లు హెచ్‌ఎం తెలిపారు. వారిని ఉపాధ్యాయులు, తోటి విద్యార్థినులు అభినందించారు.


తేజస్విని


కె లహరి


బోడే లహరి


మహిమచౌదరి


వివేకానంద రెడ్డి


కార్తికేయ రెడ్డి


ఆకుల రేణుక


షేక్ షాహీదా

ప్రజల చెంతకు పాలన


సర్టిఫికెట్లు అందిస్తున్న జెడ్పీటీసీ మాల్యాద్రిరెడ్డి

కలిగిరి: గ్రామాల్లో సచివాలయాలు, వలంటీర్ల వ్యవస్థ ఏర్పాటు ద్వారా ప్రజల చెంతకు పాలనను చేరువ చేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతుందని జెడ్పీటీసీ సభ్యుడు పాలూరు మాల్యాద్రిరెడ్డి తెలిపారు. లక్ష్మీపురం సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమం గ్రామ సభను గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కాటం రవీంద్రారెడ్డి, కేడీపాడు పీఏసీఎస్ చైర్మన్ ములకా శ్రీనివాసులురెడ్డి, సచివాలయాల మండల జేఏసీ కన్వీనర్ మార్లేళ్ల మధుసూదన్ రెడ్డి, సర్పంచ్ కొండమ్మ, ఎంపీడీఓ ఆర్వీ కళాధర్‌రావు, తహసీల్దార్ శ్రీరామకృష్ణ, స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు మల్లు రియాజ్‌రెడ్డి, రమణారెడ్డి, వెంకటరత్నం, సుజాతమ్మ, తదితరులు పాల్గొన్నారు.